## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్ధిపేట మంగళవారం 22 ఏప్రిల్ 2025 పేజీలు : 5 వెల : 2.00


## కుటుంబాల్లో క్రెడిట్ కార్డు చిచ్చు..




**మన వార్త** ఇటీవల కొంతమంది క్రెడిట్ కార్డు తీసుకొని ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాలు ఎన్నో.ముఖ్యంగా నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల వారు ఫైనాన్స్ మేనేజ్‌మెంట్‌లో ఇబ్బందులు ఎదురవుతాయి. ఈ సమయంలోనే కొందరు ఆల్టర్నేట్ చూస్తారు. అందులో భాగంగానే ఎక్కువ మంది క్రెడిట్ కార్డు వైపు మొగ్గుచూపుతున్నారు. తీరా క్రెడిట్ కార్డు బిల్లు వచ్చాక చూస్తే వాసిపోతుంది. భార్యాభర్తలిద్దరూ జీతం కన్నా రెండు, మూడు రెట్లు ఎక్కువగా రావడం జరుగుతుంది. ఆన్‌లైన్ ఆఫర్లకు చాలామంది టెంప్ట్ అయి అనవసర ఖర్చులు చేస్తున్నారు. దసరా, దీపావళి ఇతరత్రా ఫెస్టివల్ టైంలో అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ సంస్థలు గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ వగైరా వగైరా అంటూ లేని ఆఫర్ల పేరుతో యువతను టెంప్ట్ చేస్తున్నాయి. ఆదాయానికి మించి వాడటం ద్వారా క్రెడిట్ కార్డు బిల్లు తిరిగి చెల్లించే క్రమంలో ఆపసోపాలు పడుతున్నారు. ప్రాణాల మీదకు..క్రెడిట్ కార్డుల వాడకం కుటుంబాల మధ్య చిచ్చులు పెడుతున్నాయి. ఒక అప్పు కోసం, ఇంకో అప్పు.. దానికోసం కార్డులను యూజ్ చేస్తూ తలకు మించిన భారం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో వచ్చిన నెలవారి బిల్లులో మినిమం బిల్లుతో సరి పెడుతున్నారు. అలా అదీ పాపం పెరిగినట్టు పెరిగి.. పూర్తి బిల్లు కట్టేందుకు కిరికిరి అవుతుంది. ఇలా క్రెడిట్ కార్డులకు అడిక్ట్ అయిన కుటుంబాలు ఆగమాగం అవుతున్నాయి. మరికొందరు బాధితులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.

## పశ్చిమ బెంగాల్లో హిందువులపై జరుగుతున్న

# దాడికి ఆమనగల్ లో నిరసన



**ఆమనగల్.ఏప్రిల్ 21 మన వార్తా ప్రతినిధి**

మారణహోమాని వ్యతిరేకంగా ఆమనగల్ మున్సిపాలిటీ హనుమాన్ దేవాలయం అంగడి బజార్ నుండి పూరపాల వీధుల్లో భారీ ర్యాలీగా హిందూ సంఘాలు ర్యాలీ చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమం ఆమనగల్లు విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించడంజరిగింది.హిందువులపై(పశ్చిమబెంగాల్లో )జరుగుతున్న దాడులకు నిరసనగా విశ్వహిందూ పరిషత్ అన్ని అమంగల్ మున్సిపాలిటీ ఎమ్మార్వో కు మెమోరాండం ఇవ్వడం జరిగింది.అలాగే అక్కడ ఉన్న ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని తెలియజేయడమైనది విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేయడం జరిగింది..పశ్చిమ బెంగాల్లో హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ మమతా బెనర్జీ మొద్దు నిద్ర పాలనను తొలగించి రాష్ట్రపతి పాలనను విధించాలని విహెచ్ పి, బిజెపి, బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆమనగల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రం రెడ్డి, ఆమనగల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్, ఆమనగల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వైస్ చైర్మన్ రాంపాల్ నాయక్,దుర్గయ్య, మాజీ కౌన్సిలర్స్ గౌరటీ నర్సింహా, కృష్ణ యాదవ్, కృష్ణ నాయక్, చిన్నకేశవులు,నాగర్ కూర్నూల్ జిల్లా బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, మహేష్, ఆనంద్, అంజయ్య, అల్లాజి, మనోహర్, ఉప్పల నరసింహా, నరేష్, రామస్వామి, శ్రీను యాదవ్, శ్రీను, నరేంద్ర రాథోడ్, బాలు నాయక్, జయరాం నాయక్, లండన్ మల్లేష్,గోరటి భరత్, సుభాస్, శివాజీ, నిరంజన్, శంకర్,వెంకటేష్ హిందూ సంఘాలు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బగ్గు మంటున్న సూర్యుడు

## ఎండలతో ప్రజలు జాగ్రత్త




**మన వార్త** తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. ప్రజలు ఎండకు బయటికి రావాలంటే జంకుతున్నారు..రాత్రిళ్లు వర్షం పడే సూచనలు కనిపించినా.. పగలు మాత్రం ఎండలు మండిపోతున్నాయి. వారంలో కనీసం ఒకసారైనా వర్షం పడుతోంది. అకాల వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు. వర్షం పడ్డ మరుసటి రోజు నుంచి వాతావరణం పొడిగా మారుతోంది. ఎండలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే విశాఖపట్నం వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది.ఈ మేరకు విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాలలో పొడి వాతవరణం కొనసాగుతుందన్నారు. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే, రెండు మూడు డిగ్రీలు ఎక్కువుగా నమోదయ్యే ఆవకాశం ఉందని అన్నారు. అక్కడక్కడ ఉరుములు మెరుపులతో పాటు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే ఆవకాశం ఉందని కూడా అన్నారు. ఉష్ణోగ్రతలు, కనిష్టంగా 28 డిగ్రీలు, గరిష్టంగా 40 డిగ్రీల మధ్య నమోదయ్యే ఆవకాశం ఉందని వెల్లడించారు. వేడి, ఉక్కపోతల ప్రభావం తీవ్రంగా ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారు. అల్లాడిస్తున్న అకాల వర్షాలు... ఎండకాలం అన్నమాటే కానీ, మధ్య మధ్యలో వర్షాలు పడుతూనే ఉన్నాయి. అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పంటలు కోతలకు వచ్చిన సమయంలో వర్షాలు పడటం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల పండుగను విజయవంతం చేయండి



**ఎల్కతుర్తి ఏప్రిల్ 21 (మన వార్త ప్రతినిధి)**

ఈ రోజు హనుమకొండ జిల్లా లో ఎల్కతుర్తి రోడ్డు చింతలపల్లి రజతోత్సవ సభను జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్ మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తక్కలపల్లి రవీందర్రావు మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదారి బాలమల్లు నాగుర్ల వెంకన్న వాసుదేవ రెడ్డి శోభన్ బాబు వై సతీష్ రెడ్డి,రాకేష్ రెడ్డి రాష్ట్ర,నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం కిషన్ రావు పరిశీలించారు.అనంతరం ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద భారీ బహిరంగ సభ పనులను మీడియా సమావేశంలో మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ లక్షలాదిమంది రాబోవు.సభా పనులు వేగంగా జరుగుతున్నాయి సభ కోసం వచ్చే కార్యకర్తలకు అన్ని రకాల సదుపాయాలు చేస్తున్నట్లు తెలిపారు 10 లక్షల వాటర్ బాటిల్ 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. మన రాష్ట్ర ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా వచ్చే అవకాశం ఉన్నది ఉత్తరకొరియా అమెరికా ఆస్ట్రేలియా నుండి ఎన్నారైలు స్వచ్ఛందంగా మేము వస్తామని ఫోన్ చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్ యేల్తూరి స్వామి తంగేడ నగేష్ పోరెడ్డి రవీందర్ రెడ్డి కడారి రాజు గోల్లే మహేందర్ గుండేటి సతీష్ నేత కొమ్మిడి మహిపాల్ రెడ్డి వినయ్ గౌడ్ జూపాక జడ్సన్ సాతూరి శంకర్ మదార్ గోడిశాల విక్రమ్ గౌడ్ పెండ్యాల సుదర్శన్ దుగ్యాని సమ్మయ్య సాతూరి చంద్రమౌళి వేముల సమ్మయ్య మదన్ మోహన్ రావు వేముల శ్రీనివాస్ కోరే రాజ్ కుమార్ ఎంకే యాదవ్ దేవేందర్ రావు బాబురావు దుకిరే రాజేశ్వర్ రావు శివాజీ సతీష్ హింగే రాజేశ్వరరావు హింగే భాస్కర్ అంబాల రాజ్ కుమార్ శ్రీకాంత్ యాదవ్ చిట్టి గౌడ్ ఉట్కూరి కార్తీక్ భగవాన్ గౌడ్ డెంగు రమేష్ బొంకురి కార్తీక్, అడ్డూరి నవీన్, అడ్డూరి అనిల్ మురళి తదితరులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## అదనపు కట్నం వేధింపులపై కేసు నమోదు




**జమ్మికుంట, ఏప్రిల్ 21( మన వార్త ప్రతినిధి):** అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని మహిళా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం కొత్తపల్లి కి చెందిన గొట్టెముక్కుల శ్రావణి (27) కి హైదరాబాద్ కి చెందిన గొట్టముక్కుల అశ్విన్ కుమార్(30) తో 2022 ఆగస్టు 21 న వివాహం జరిగింది.వివాహ సమయంలో ఐదు లక్షల 50 వేలు మరియు ఆరు తులాల బంగారం మరియు ఇతర లాంచనాలతో ఘనంగా వివాహం చేశారు. పెళ్లి జరిగిన రెండు రోజులకే తనని భర్త వదిలి దుబాయ్ కి వెళ్లి పోయినాడని, అప్పటినుంచి తన అత్తమామలు అయిన గొట్టముక్కుల నిర్మల, గొట్టముక్కల బాలాజీ, ఆడపడుచు గొడ్డముక్కుల రాజేశ్వరి మానసికంగా, శారీరకంగా వేధిస్తూ నువ్వు మా సేవకురాలివి అని వేధింపులకు గురిచేస్తూ అదనపు కట్నం 3 లక్షల 70 వెలు తేవాలని హింసించేవారని, ఈ విషయం తన భర్తకి చెప్పగా తన భర్త కూడా నిన్ను కేవలం మా ఇంట్లో ఇంటి పనులు చేయడానికి మాత్రమే వివాహం చేసుకున్నానని అతను కూడా తనని మానసికంగా వేధిస్తున్నాడని భర్త,అత్తమామ,ఆడపడుచు లపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## మంచి మాట...

ఏదైనా గొప్పది
సాధించాలనుకున్నప్పుడు
శ్రమించే స్వభావం,
విమర్శలను భరించే
సహనం ఉండాలి.

## మూల మలుపులో ప్రమాదకరం గా మురికి కాలువ



**జమ్మికుంట, ఏప్రిల్ 21( మన వార్త ప్రతినిధి ):**

మూల మలుపులో మురికి కాలువ ప్రమాదకరం గా మారింది.జమ్మికుంట పట్టణంలోని ఫర్టీలైజర్ (ఎరువుల) దుకాణాల రోడ్డులో డాక్టర్ వీరాస్వామి ఆసుపత్రి ప్రక్కన మురికి కాలువ ప్రమాదకరం గా తయారైంది. నెల రోజుల క్రితం మురికి కాలువలో మురుగు నీరు నిలిచిపోయి కాలువలో నీరు రోడ్డుపై పారింది.మరమత్తుల నిమిత్తం మున్సిపల్ అధికారులు సిబ్బంది తో మురుగు నీటిని తొలగించారు.మురికి కాలువ చుట్టూ రాళ్లు పెట్టి చేతులు దులుపుకున్నారు.నెల రోజులు గడుస్తున్నా మురికి కాలువ నిర్మాణం పనులు చేపట్టక పోవడంతో మళ్లీ మురుగు నీరు చేరి కంపుకొడుతుందని,దోమలకు, ఈగలకు నిలయంగా మారిందని స్థానికులు వాపోతున్నారు.దోమ కాటుకు రోగాల బారిన పడే అవకాశాలున్నాయని భయాందోళనకు గురవుతున్నారు. రద్దీ ప్రాంతం కావడం, కూడలి కావడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని,వాహనదారులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ అధికారులు సిబ్బంది మురికి నిర్మాణం చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

## కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి సన్మానం



**గజ్వేల్ ఏప్రిల్ 21( మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా కొండపాక మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమైన విరూపాక శ్రీనివాస్ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడెం శ్రీనివాస్ రెడ్డి, చిట్కుల శివారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విరూపాక శ్రీనివాస్ రెడ్డికి కొండపాక మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి స్వీకరించడం సంతోషంగా ఉందని, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తూ కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత అవకాశాన్ని కల్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీతోనే సబండ వర్గాలకు న్యాయం కలుగుతుందని, పేద బలుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విరూపాక శ్రీనివాస్ రెడ్డి కొండపాక మండల మార్కెట్ చైర్మన్ గా మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

## కేంద్ర హోమ్ శాఖ మంత్రిని కలిసిన మునుపు గ్రామాల ప్రజలు



**వేములవాడ , ఏప్రిల్ 21 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

మనోహరాబాద్ కొత్తపల్లి రైల్వే లైన్లో పోవుచున్నటువంటి భూములకు గత రెండు సంవత్సరాల క్రితం కొన్ని గ్రామాలకు డబ్బులు చెల్లించినారు అనుపురం నాంపల్లి గ్రామానికి చెందిన భూములకు మరియు ఇళ్లకు డబ్బులు ఇవ్వలేదు మేము మిడిమేనర్లో మునిగినం మళ్లీ ఆర్ ఆర్ 21 కాలనీ అనుపురంలో ఇండ్లు నిర్మించుకున్నాం రెండవసారి ఇండ్లను మరియు భూములను కోల్పోతున్నాం కాబట్టి మాకు తగిన నష్టపరిహారం తొందరగా వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడి ఇప్పించగలరని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని కలవడం జరిగినది ఇట్టి కార్యక్రమం లొ రైల్వే బాధితుల ఎర్రం మధు, గాదె రాజమల్లు, రాము వనపట్ల, నర్సింహా రెడ్డి, ఎర్రం మహేష్, కప్పల అంజయ్య, పోరెడ్డి, బాబు, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్ట్ టైం అధ్యాపకుల మొర వినండి



**హనుమకొండ కె యు 21(మనవార్త ప్రతినిధి):**రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి మా మొర వినండి అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించామని కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై. రాంబాబు తెలియజేసినారు. కేయూ పరిపాలనా భవనం ఎదుట ముఖ్యమంత్రి మా మొర విని మా సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఫోటోకి విజ్ఞప్తి చేశారు. విశ్వవిద్యాలయంలో అతి తక్కువ వేతనాలకి ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తూ శ్రమ దోపిడీకి గురవుతున్న పార్ట్ టైం అధ్యాపకులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. మా సమస్యల పట్ల ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి కూడా స్పందించలేదు కాబట్టి మీరైనా స్పందించి మా సమస్యలను పరిష్కరిస్తారని ఆశిస్తున్నాం. విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైమ్స్ స్కేల్ ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలి, అదేవిధంగా అధ్యాపక నియామకాలలో కూడా ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి ప్రాధాన్యత ఇవ్వాలని కోరినారు. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవటానికి ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేసినారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చొరవ తీసుకొని మా పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని, ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ ఇప్పించాలని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేంద్రనాయక్,డాక్టర్ దేవోజినాయక్, డాక్టర్ సంజీవ్, డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ వినోద, డాక్టర్ శ్రీధర్,డాక్టర్ దాసు,డాక్టర్ రాజకుమార్, డాక్టర్ సురేష్,డాక్టర్ రాజన్న, డాక్టర్ బిక్షపతి,డాక్టర్ హరికుమార్,డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ ప్రగతి, డాక్టర్ రమేష్,డాక్టర్ మయూరి, శ్రీ వాత్సవ డాక్టర్ బక్కి శ్రీనివాస్,డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సుజాత,డాక్టర్ ప్రసన్న, డాక్టర్ విజయ, డాక్టర్ సద్గుణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ పార్టీకి ఇరవై ఐదేళ్లు....



**-27న గులాబీదండు కదలాలి..**

**-మహా కుంభ మేళా తలపించే విధంగా బిఆర్ఎస్ రజతోత్సవ సభ..**

**మల్యాల.ఏప్రిల్ 21.మన వార్త ప్రతినిధి.కుందారపు రమేష్**

ఈ నెల 27న వరంగల్‌లో జరుగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు జనాన్ని తరలించేందుకు నాయకులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని,సభకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మల్యాల మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మల్యాల మండలం కేంద్రం లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ఆపసోపాలు పడుతుందని విమర్శించారు.ఈ 16 నెలల కాలంలో రైతులు,కార్మికులు, సామాన్య ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, సబ్బండ వర్గాలు ఆనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నీ వర్గాలను మోసం చేసి బూటకపు మాటలతో అరాచక పాలన చేస్తున్నారని విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తే, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ప్రజలంతా గమనిస్తున్నారని, రాబోయే ఏ ఎన్నికైనా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. రజతోత్సవ సభకు బయలుదేరే ముందు గ్రామాల్లో గులాబీ జెండాలు ఆవిష్కరించాలని, అనంతరం ప్రజలతో కలిసి సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెలిచిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ న్యాయపోరాటం..



**-నేడు కోర్టు జరిమానా విధించిన 30 లక్షలు అందజేసిన చెన్నమనేని రమేష్ బాబు...**

**వేములవాడ , ఏప్రిల్ 21 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చెన్నమనేని రమేష్ బాబు పౌరసత్వం పై గత దశాబ్ద కాలంగా చేస్తున్న న్యాయపోరాటంలో విజయం సాధించారు, గతంలో చెన్నమనేని రమేష్ బాబు కు 30 లక్షల ఇవ్వాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు, సోమవారం హై కోర్ట్ అడ్వకేట్ లు వి రోహిత్ రావు ల సమక్షంలో ఆది శ్రీనివాస్ కి 25 లక్షలు జరిమానా అందజేయడం జరిగింది, హైదారాబాద్ లో హై కోర్టు లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తరుపున వాదనలు వినిపించిన సీనియర్ కౌన్సిల్ వి.రవికిరణ్ రావు, వి .రోహిత్ రావు, డిసెంబర్ 9, 2024 లో మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ కు వ్యతిరేకంగా సంచలన తీర్పు ఇచ్చిన హైకోర్టు,చెన్నమనేని రమేష్ భారత పౌరుడు కాదని, జర్మన్ పౌరుడని తేల్చి చెప్పిన హైకోర్టు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష



**గజ్వేల్ ఏప్రిల్ 21 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 21 మందికి ? 15,000/- వేల రూపాయల జరిమానా, ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 21, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా లిఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి ప్రియాంక, మేడమ్ గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 21 మందికి ? 15,000/-వేల రూపాయల జరిమాన, ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష విధించారు.జైలు శిక్ష పడిన వారి వివరాలు గొడుగు కుమార్ తండ్రి లక్ష్మయ్య, నివాసం చిన్న మాసాన్ పల్లి మండలం రాయపోల్, ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూమద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## భూ వివాదాలు పరిష్కరించడానికే భూభారతి చట్టం



**-గిరిధర్ రెడ్డి సెట్విన్ ఛైర్మన్...**

**జహీరాబాద్, ఏప్రిల్ 21 (మన వార్తా):** భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చి దిద్దడానికి కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ పట్టణం ఎస్ వి కన్వెన్షన్ లో జరిగిన భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ మాధురి, అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని, భూ సంబంధిత వివాదాలు త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి జహీరాబాద్ నియోజకవర్గం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతూ సంపూర్ణమైన సమస్యల పరిష్కారానికి సవరణలు సూచనలు అమలు చేస్తామని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి రాంరెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నర్సింహారెడ్డి, జహీరాబాద్ తహసీల్దార్, ఎంపిడివో, డివిజన్ అగ్రికల్చర్ అధికారి బిక్షపతి, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కేంద్ర మంత్రికి వినతి



**ఏప్రిల్ 21. మన వార్త. మల్యాల ప్రతినిధి. కుందారపు రమేష్**

మల్యాల మండలానికి చెందిన బిజెపి నాయకులు, గొల్లపల్లి గ్రామానికి చెందిన గంగపుత్రులు కలిసి ఆదివారం బండి సంజయ్ ని కరీంనగర్ లోని తన కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గంగపుత్రులు వారి సమస్యల గురించి బండి సంజయ్ కి వివరించారు. అనంతరం గంగ పుత్రులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, మాజీ ఎంపిటిసి సంఘని రవి, నులుగొండ సురేష్, మల్లేశం యాదవ్, కిల్లేటి రమేష్, గడ్డం చిన్న మల్లేశం, గడ్డం నడి మల్లేశం, నాగరాజ్, ఆనందం, గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ ల నిరవధిక సమ్మెకు




**మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్..**
**కొడిమ్యాల:ఏప్రిల్ 21 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని జేఎన్టీయూ యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని అసిస్టెంట్ ప్రొఫెసర్లు నిరవధిక సమ్మె చేస్తున్న సందర్భంలో సోమవారం రోజున అసిస్టెంట్ ప్రొఫెసర్ల డిమాండ్ చేశారు చొప్పదండి తాజా మాజీ శాసనసభ్యులు సుంకె రవి శంకర్ వారి సమ్మెకు మద్దతు తెలిపారు.

# పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**-సన్న బియ్యం పంపిణీతో పేద వర్గాల్లో సంతోషం...**
**-సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి ప్రాధాన్యత..**
**గజ్వేల్ ఏప్రిల్ 21 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

పేదల సంక్షేమ%శీ% కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి రూ 5 కోట్లు మంజూరీ చేయగా, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేసి మొదటి విడతగా రూ లక్ష చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సన్న బియ్యం పంపిణీతో పేద వర్గాల్లో సంతోషం వ్యక్తం అవుతుండగా, త్వరలోనే రేషన్ కార్డులు అందించనున్నట్లు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి పనిచేస్తుండగా, ఎస్సీ వర్గీకరణ, కుల గణన, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ 500కే గ్యాస్ సిలిండర్ పంపిణీ, రూ 2 లక్షల పంట రుణమాఫీ, ఖాళీ పోస్టుల భర్తీ వంటి సాహసోపేత నిర్ణయాలతో కాంగ్రెస్ సర్కార్ అన్ని వర్గాల జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, కుంట్ల లక్ష్మారెడ్డి మాజీ కో ఆప్షన్ సభ్యులు షరీఫ్, నేతలు వూడెం శ్రీనివాస్ రెడ్డి, సత్యం, కన్నా యాదవ్, పొద్దుటూరి వేణు, గుండు లక్ష్మణ్, సమీర్, గాడిపల్లి శ్రీనివాస్, గుంటుకు శ్రీనివాస్, శివారెడ్డి, మల్యాల భద్రయ్య, అక్కరం యాదగిరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు..





**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్,,**
**ఇల్లంతకుంట ఏప్రిల్ 21 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని పోత్తూరు గ్రామ శివారులో బిక్క వాగులో నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ను పట్టుకున్నట్లు ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.వివరాలలోకి వెళ్తే మండలంలోని తహసిల్దార్ ఆఫీస్ లో విధులు నిర్వర్తించే డిప్యూటీ తహసిల్దార్ సురభి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు ఇల్లంతకుంట మండల పరిధిలో రాత్రిపూట ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక ట్రాక్టర్లు నడుస్తున్నాయనే సమాచారంతో సత్యనారాయణ వారి సిబ్బందితో గస్తీ తిరుగుతుండగా గత నెల 31వ తేదీన తెల్లవారుజామున పోత్తూరు బిక్క వాగులో ఆకుల తిరుపతి తండ్రి దేవయ్య (35) గ్రామం పొత్తూరు కు చెందిన వ్యక్తి ఎలాంటి అనుమతి లేకుండ అక్రమంగా తన ట్రాక్టర్లో ఇసుక నింపుతుండగా రెవెన్యూ అధికారులను చూసి ట్రాలీని వదిలేసి ట్రాక్టర్ ఇంజన్ తీసుకొని తిరుపతి పారిపోయినాడు అని డిప్యూటీ తహసిల్దార్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా తిరుపతిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.అప్పటి నుండి తిరుపతి తప్పించుకొని తిరుగుతూ ఉండగా పోలీస్ సిబ్బంది సోమవారం రోజున ఆకుల తిరుపతిని పట్టుకొని అతని నుండి ట్రాక్టర్ ఇంజన్ స్వాధీనపరచుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి తిరుపతిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో అక్రమంగా ఇసుక ఎలాంటి అనుమతి లేకుండా తరలించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో



**చిన్న శంకరంపేట(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 21**

భేటీ బచావో బేటి పడవు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా భేటీ భచావో భేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఐ సి డి ఎస్ సి డి పి ఓ స్వరూపా అన్నారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పత్వాల కార్యక్రమంలో భాగంగా భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని చేపట్టారు ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక తహసిల్దార్ మన్నన్, ఎంపీడీవో దామోదర్ ల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన అంగన్వాడి విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి, అనంతరం అంగన్వాడీ టీచర్లు తయారుచేసి తీసుకువచ్చిన పిండివంటలను, వివిధ రకాల వస్తువులను అధికారులు సందర్శించారు, అదేవిధంగా గర్భిణి స్త్రీలకు సామూహిక శ్రీమంతం నిర్వహించారు, అన్నప్రసన కార్యక్రమాన్ని నిర్వహించి అంగన్వాడీలో విద్యను పూర్తిచేసుకుని ప్రభుత్వ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులకు అధికారుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం అనే నినాదంతో ప్రతి ఒక్కరు ముందుకు పోవాలని, మహిళ లేనిదే సృష్టికి మూలం లేదని, ఏ మహిళా అయితే ఆరోగ్యంగా ఉంటుందో ఆ కుటుంబం ఆర్థికంగా ఆరోగ్యంగా ఉంటుందని వారు తెలిపారు, గర్భిణీ స్త్రీలు లింగ నిర్ధారణ చేసుకొని ఆడపిల్లలను తెలవగానే ఆదర్శం చేసుకోవడం చాలా తప్పని, లింగ బేధం లేకుండా మగ శిశువైనా ఆడ శిశువు అయినా జన్మనిచ్చి వారిని సమానంగా పెంచాలని వారు సూచించారు,గర్భిణీలకు బాలింతలకు, అంగన్వాడి కేంద్రల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని బాలింతలు గర్భిణీలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూపారాణి, తహసిల్దార్ మన్నన్, ఎంపీడీవో దామోదర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంజమ్మ, దివ్య, హెల్త్ సూపర్వైజర్ బుజ్జి, సిహెచ్ఓ యాదగిరిరావు, ఎం.ఎస్.కె కోఆర్డినేటర్లు నాగమణి, కవిత పాల్గొన్నారు.

# ఈనెల 22 నుండి 30వ తేదీ వరకు ఇందిరమ్మ ఇండ్లకు వెరిఫికేషన్ పూర్తి చేయాలి



**-మే రెండో తేదీన అర్హుల జాబితా ప్రదర్శన..**
**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..**
**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 21(మనవార్త ప్రతినిధి):**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు వెరిఫికేషన్ అధికారులు ఈనెల 22 నుండి 30వ తేదీ వరకు వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన మండల స్థాయి వెరిఫికేషన్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వెరిఫికేషన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మండలంలో నలుగురు అధికారులను వెరిఫికేషన్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇప్పటివరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారని, ఇప్పుడు మండల స్థాయిలో వెరిఫికేషన్ ఆఫీసర్లు పరిశీలిస్తారని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమర్పించిన వివరాలు రాష్ట్రస్థాయిలో పరిశీలనలో ఉన్నాయన్నారు. మూడు కేటగిరీల లిస్టులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు అర్హుల జాబితాను పరిశీలిస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి ఎంపిక చేసే లబ్ధిదారులలో మహిళలు పేర్లను మాత్రమే అర్హులు జాబితాలో పెట్టాలని, వారి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి కాదు అని, దీనిపై ప్రభుత్వ మార్గదర్శకాలు ఇంకా రాలేదన్నారు.గ్రామీణ ప్రాంతాలలో వెరిఫికేషన్ అధికారులకు పంచాయతీ కార్యదర్శుల సహకారం అందిస్తున్నట్లుగానే అర్బన్ ప్రాంతంలో వెరిఫికేషన్ అధికారులకు వార్డ్ ఆఫీసర్లు తోడ్పాటు అందించాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం మే రెండవ తేదీన అర్హుల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ వార్డులలో ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అత్యంత నిరుపేదలను మొదటి దశలో ఎంపిక చేయాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారు ఎంపిక ప్రక్రియలో భాగంగా వెరిఫికేషన్ ను సంబంధిత అధికారులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు.హనుమకొండ జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను మూడు కీటగిరిలు (లిస్ట లు)గా విభజించడం జరిగిందన్నారు. ఇందులో ఎల్-1 కేటగిరిలో ఇంటి స్థలం ఉన్న వారిని, ఎల్-2 కేటగిరిలో ఇంటి స్థలం, ఇల్లు లేని వారు, ఎల్-3 కేటగిరిలో అర్హతలు లేని వారి గా విభజించినట్లు పేర్కొన్నారు.దరఖాస్తుదారుల అర్హతలు పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు పథకానికి తుది జాబితాను ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గోడిశాల రవీందర్ మున్సిపల్ పరిధిలోని డివిజన్ల వెరిఫికేషన్ గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, గృహ నిర్మాణ శాఖ డిఈ సిద్ధార్థ నాయక్, జిల్లాలోని ఎంపీడీవోలు, డిప్యూటీ తహసీల్దారులు, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం పలికిన వనమా



**-సుమారు 50 కార్లలో బయలుదేరిన నియోజకవర్గ ముఖ్య నాయకులు...**
**-ముఖ్య అతిథిగా పాల్గొన్న. మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 21 (మన వార్త ప్రతినిధి )**

ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా భద్రాచలం రాములవారి దర్శనానికి విచ్చేస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కి స్వాగతం పలకడానికి మాజీమంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు. నాయకత్వంలో వనమా రాఘవ ఆధ్వర్యంలో భద్రాచలం చేరుకున్న కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీలు, మాజీ కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు,మండల,పట్టణ అధ్యక్షులు. తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న



**-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 21 (మన వార్త ప్రతినిధి )**

సుజాతనగర్ మండలం సీతంపేట గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ఈ కార్యక్రమంలో సుజాతనగర్ ఎస్ఐ ఎం రమాదేవి మండల కార్యదర్శి భూక్య దస్రు జాయింట్ కార్యదర్శి హనుమంతరావు మాజీ ఎంపీటీసీ మూడు గణేష్ కుమారి కృష్ణ లక్ష్మీదేవి పల్లి మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్ మాజీ వార్డ్ కౌన్సిలర్ భుక్య శ్రీనివాస్ జలీల్ పాషా పలువురు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుని సన్మానించిన మాల మహానాడు సభ్యులు

**ఇల్లంతకుంట ఏప్రిల్ 21 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డిని మండల మాల మహానాడు సభ్యులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీఎంపీపీ గుడిసె ఐలయ్య,మండల మాల మహానాడు అధ్యక్షులు ఎలుక రామస్వామి,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మామిడి సంజీవ్,మామిడి రాజు,ఎలుక స్వామి,సోల్లు ప్రశాంత్,న్యాత అశోక్,మామిడి కమలాకర్,ఎలుక అనీల్,ధామెర నర్సయ్య,సుధాకర్,మామిడి అంజయ్య,సోల్లు కిష్టస్వామి,ఎలా రాజు,సోల్లు శ్రీకాంత్,సోల్లు కరుణాకర్ ఎలుక బాబు,ఎలుక కనుకయ్య, ఎలుక స్వామి,సోల్లు శేఖర్,దండి రాజేషం,దాసనం ఆంజనేయులు,కోడిపెల్లి మల్లేషం,నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గంజ్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు



**-హాజరైన మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ గంజ్ ఉన్నత పాఠశాల ఆవరణలో కేంద్ర పథకం పీఎం శ్రీ ఎంపికలో భాగంగా భువనగిరి పట్టణ ప్రభుత్వ గంజ్ పాఠశాలలో సోమవారం రోజు వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల అభివృద్ధి అధికారి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ప్రభాకర్ మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల చేతుల మీదిగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి పాఠశాలలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గత కొన్ని సంవత్సరం నుండి ఎన్నడూ నిర్వహించని విధంగా ఈరోజు పిఎం శ్రీ పథకం ద్వారా మన పాఠశాల ఎంపిక కావడం జరిగింది. పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు మరియు విహారయాత్రలు వంటి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ప్రభాకర్ , ఏఎపిసి చైర్మన్ నాగమణి , గంజ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ రావు , మాజీ విద్య కమిటీ చైర్మన్ కిరణ్ , యెల్లంకి పురుషోత్తం రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఏవి ఎస్ఎస్ మూర్తి , విజయశ్రీ , రమణ , ఉపేంద్ర , మల్లేష్ , విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన విప్ బీర్ల ఆయిలయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 21 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో సోమవారం రోజున పిఎసిఎస్ చైర్మన్ ఆధ్వర్యంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి నేతృత్వంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య విచ్చేసి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు పెద్దపీట వేస్తుందని అందులో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతన్నలు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ , గురు శ్రీశైలం , సత్యనారాయణ , సుగ్రీవ చారి , సద్గురు , హరినాథ్ , రాజు , గ్రామ ప్రజలు రైతులు నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద రైతన్నల కుటుంబాలకు అండగా ఉంటానిలుస్తాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**ఆమనగల్. ఏప్రిల్ 21. మన వార్తా ప్రతినిధి.**

ఆమనగల్ పట్టణ కేంద్రంలో టాస్క్ సి.ఓ.ఓ. సుంకి రెడ్డి రాఘవేంద్ర రెడ్డి పర్యటించారు. ఈ నందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చిన వాడిని,ఎక్కడ రైతుకు అపద ఉన్నఎల్లప్పుడూఅందుబాటులోఉంటాఐక్యత ఫౌండేషన్ చైర్మన్%ం%టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.కొత్తకుంట తండా అకాల వర్షంతో కేతావత్ శంకర్ నాయక్ అనే రైతు మేకలు మృతి,వారికి రూ.10,000/- ఆర్థికసహాయంఅలాగేపోలేపల్లి గ్రామం నిరుపేద కుటుంబం రోడ్డు ప్రమాదంలో రెండు కళ్ళు కోల్పోయినసిరిగిరిలాలయ్యకు రూ.10,000/- ఆర్థిక సహాయం కొత్తకుంట తండాకేతావత్ శంకర్ నాయక్ అనే రైతు నిన్న కురిసిన ఆకాల వర్షానికి తన జీవనాదారం అయిన మేకలు మృత్యువాత పడటంలో తీవ్ర నష్టంతో ఉన్న కేతవత్శంకరనాయక్.అనేరైతుకుటుంబానికిభరోసానిస్తూరూ.10,000/-(పది వేలు)రూపాయల తక్షణ సహాయం అందించి రైతుకుటుంబానికి ఆర్థిక భరోసానివ్వడంజరిగింది,ఆత్మస్థైర్యం కోల్పోవద్దని,ధైర్యంగా ఉండాలని,ఎల్లప్పుడూ అందుబాటులోఉంటూ,అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలోపోలేపల్లి సీనియర్ నాయకులు బుచ్చి రెడ్డి,ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,యువజన నాయకులు అభినవ్ రెడ్డి,రామకృష్ణ,రవి,శివ, సాయి మరియు కొత్తకుంట తండ కిషన్ నాయక్, మోతి నాయక్,లాలు నాయక్, పత్య నాయక్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలి



**-మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు...**

**వాజేడు ఏప్రిల్ 21 మనవార్త**

ప్రభుత్వం విద్యార్థుల సమగ్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పంపిణీ చేసిన క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలని వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. పిల్లలకు చదువుతోపాటు ఆటపాటలు కూడా ముఖ్యమని ప్రభుత్వం పిల్లల శారీరక అభివృద్ధి కోసం ప్రతి పాఠశాలకు క్రీడ సామాగ్రిని కొనుగోలు చేసేందుకు నిధులు మంజూరు చేసిందని ఆ నిధులతో మండలంలోని ప్రతి పాఠశాలకు కావలసిన నాణ్యమైన క్రీడా సామాగ్రిని తెప్పించి పంపిణీ చేయడం జరిగిందని వెంకటేశ్వరరావు అన్నారు.ఈ క్రీడా సామాగ్రిని ఉపాధ్యాయులు సక్రమంగా ఉపయోగించి విద్యార్థులు జిల్లా,రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొని పాఠశాలకు మండలానికి పేరు తెచ్చే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు.వాజేడు మండలంలోని పాఠశాలలకు క్రీడా సామాగ్రినీ జిల్లా పరిషత్ మండల పరిషత్ కె జి బి గురుకుల, ఆశ్రమ అన్ని పాఠశాలలకు వివిధ క్రీడలకు సంబంధించిన క్రీడ సామాగ్రి అందిస్తున్నట్లు వెంకటేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు బోధ బోయిన శ్రీనివాస్ ,దేవదానం, భావ్ సింగ్, ఇమ్రాన్, మనోజ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వాళ్ళవి చిల్లర రాజకీయాలులి



**గజ్వేల్ ఏప్రిల్ 21( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

కాంగ్రెస్ పార్టీ వాళ్ళు 3 వ వార్డులో కొబ్బరికాయలు కొట్టి చిల్లర రాజకీయాలకు తెరాలేపుతున్నారు మేము గతంలోనే మున్సిపల్ పాలక వర్గం వున్నప్పుడే %జజ% రోడ్లకు భూమిపూజ 3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య చేశాం మరియు కొబ్బరికాయలు కొట్టరు అలాగే ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు అందరు పాల్గొని కొబ్బరికాయలు కొట్టారు. అయితే మున్సిపల్ కౌన్సిల్ లో తీర్మానం చేయంచి, సాంక్షన్ తెప్పించి తదనంతరం టెండర్ చేపించి, తర్వాత కొబ్బరికాయ లు కొట్టి వర్క్ కూడా 5 రోజుల ముందు పనులను మొదలు పెట్టడం జరిగింది. కానీ కాంగ్రెస్ పార్టీ వాళ్ళు సోమవారం వచ్చి ముహూర్తం చేస్తే ఫొటోలకు పోజులు ఇస్తే ప్రజలు ఎవరు దీనిని సహించరు మరియు పనికి మాలిన నీచ రాజకీయాలు చేస్తే ప్రజలలో పుట్టగతులు లేకుండా పోతారు మిమ్మల్ని ప్రజలే తన్ని తర్మేయాల్సిన రోజులు వస్తాయ్. మా పార్టీ గతంలో గజ్వేల్ నియోజకవర్గం మొత్తానికి సుమారు 170 కోట్లు కెసిఆర్ అభివృద్ధి కోసం మంజూరు చేసి ప్రొసీడింగ్ ఇప్పిస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక వాటిని రద్దు చేసి కొడంగల్ నియోజకవర్గం కు తరలించిన ఘనత వీళ్లకే దక్కింది (వాటిలో మున్సిపల్ కు కేటాంచిన ఫండ్ ఏడు కోట్ల యాభై లక్షలు రద్దు చేశారు ) కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి యాడదిన్నారా అవుతుంది గజ్వేల్ నియోజకవర్గం కు అభివృద్ధి కోసం ఒక్క రూపాయి అన్నా కేటాయెంచిందా ఫొటోలు, పోజులు తప్ప డెవలప్ ఎమన్నా ఐతుందా మీరు ఇచ్చిన 6 గారంటీలు యే ఒక్కటి అయినా సరిగ్గా అమలు చేస్తున్నారా ఒక్కసారి ఆలోచన చేయండి ,కెసిఆర్ ప్రభుత్వం లో ఏర్పాటు చేసిన మిసనభగీరథ ఇంటి ఇంటికి త్రాగు నీరు కుటుంబాలకు సరిపోయే విదంగా సప్లై చేశారు అదే ఇప్పుడు భగీరథ నీళ్లు సరిగ్గా రావడం లేదు సింగల్ ఫేస్ మోటార్లు బిగిస్తున్నారు మున్సిపల్ వాళ్ళు మరియు ప్రజలు ట్యాంకర్స్ ద్వారా నీళ్లు తెచ్చుకొంటున్నారు మరియు కరెంట్ సరిగా వుంటా లేదు రైతులు హరిగోస పడుతున్న పట్టించుకునే నాథుడే లేడు. వీటి మీద పెట్టండి దృష్టి మీకు తెలివి ఉంటే నీళ్లు కరెంట్ సరిగా వచ్చే విధంగా కృషి చేయండి . మీ ప్రభుత్వం వచ్చినాక ఒక్క కొత్త పెంక్షన్ అయినా సాంక్షన్ చేసారా? 4000, 6000 పెంక్షన్ చేస్తా అన్నారు ఏమయింది , మహిళలకు కళ్యాణ లక్ష్మి క్రింద తులం బంగారం ఏమైంది, రైతులకు 15వేలరైతుబంధు ఏమైంది, రైతు రుణమాఫీ ఏమైంది, మహిళల కు ఇస్తానన్నటువంటి 2500 స్కీం ఏమైంది,వాటి మీద దృష్టి లేదు కానీ మేము కొట్టిన కొబ్బరికాయలు దగ్గర మరియు మేము శాంక్షన్ చేసిన %ఎిఎ% రోడ్డు దగ్గర కొబ్బరికాయలు కొట్టడం గొప్పగా చెప్పుకోవడం సిగ్గు అనిపిస్తలేదా మీకు దమ్ముంటే రద్దు చేసిన 170కోట్లను అభివృద్ధి కోసం మంత్రినో ముఖ్యమంత్రినో చెప్పి వాటిని తెచ్చి అభివృద్ధి చేయండి అప్పుడు ప్రజలు హర్షిస్తారు కానీ ఈ చిల్లర పనులు చేసి ప్రజలలో చిల్లర కాకండి కెసిఆర్ కట్టించినటువంటి ఆఫీసులకు సున్నం వేసే పరిస్థితిలో మీరు లేరు మీరు కేసీఆర్ గురించి మాట్లాడుతారా అని మర్కంటి కనకయ్య ముదిరాజ్ బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు తెలిపారు.

## నేడు భూభారతి పై మండల స్థాయి అవగాహన సదస్సు

**జైనూర్ ఏప్రిల్ 21 ( మన వార్త ):** మండలం భూభారతి పై మంగళవారం గౌరీ రైతు వేదికలో మండల స్థాయి అవగాహన సదస్సు నిర్వహించడం. జరుగుతుందని జైనూర్ తాసిల్దార్ ఆడ బీర్షావ్ తెలిపారు. ఈ అవగాహన సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన సమావేశానికి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల రైతులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని తాసిల్దార్ ఆడ బీర్షావ్ కోరారు.

## జేఎన్టీయు -రాజన్న సిరిసిల్ల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ల నిరవధిక సమ్మె...




**వేములవాడ ఏప్రిల్ 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

**-జేఎన్టీయూ అగ్రహారం కళాశాలలో మూడవ రోజు నిరవధిక సమ్మె...**

తెలంగాణ లోని 12 యూనివర్సిటీస్ లో పని చేస్తున్న రాష్ట్ర కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం కళాశాలలో పనిచేస్తున్న వివిధ విభాగాలకు చెందిన కాంట్రాక్ట్ అధ్యాపకులు నిరవధిక సమ్మె మూడవ రోజు కొనసాగుతుంది.మా సమస్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటేనే సానుకూలంగా స్పందించి 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేసున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అగ్రహారం జేఎన్టీయూ కళాశాలలో డి .భాస్కర్ బి.రంజిత్ కుమార్జి, శ్రవణ్ కుమార్బి,రవి కుమార్ మరియు కళాశాలలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొనడం జరిగింది అని తెలిపారు.

## అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన అగోరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



**-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ....**

**వేములవాడ ఏప్రిల్ 21 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై మొన్నటి రోజున అనుచిత వ్యాఖ్యలు చేసిన అగోరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ అభిమాన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజలకు రక్షణ కవచంగా రాజ్యాంగాన్ని అందించి ప్రజాస్వామిక దేశంగా ప్రతి జీవికి హక్కులు కల్పించిన మహనీయునిపై ఒక టీవీ ఛానల్ రిపోర్టర్ తో ఫోన్లో మాట్లాడుతున్న సందర్భంలో అంబేద్కర్ ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన అగోరిని చట్టపరంగా శిక్షించాలని వారి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జింక శ్రీధర్, మూలే కిషోర్, గుడిసె మనోజ్, రాగుల రాంప్రసాద్, పెంట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 21 ( మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాసుజాతనగర్ మండలం సీతంపేట గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కుమారి వీర హనుమంతరావు జక్కుల రాములు జిల్లా రైతు సంఘం నాయకులు తాళ్లూరి పాపారావు సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య దస్రు సిపిఐ మండల నాయకులు బొడ్డు కేశవరావు. మాజీ ఎంపీటీసీ మూడు గణేష్ ముక్కెర మురళి.కుమారి కృష్ణ లక్ష్మీదేవి పల్లి మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్ మాజీ వార్డ్ కౌన్సిలర్ భుక్య శ్రీనివాస్ జలీల్ పాషా ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్. లావుడియా గోపి. పలువురు సిపిఐ నాయకులు భూక్య శీను మదన్ సింగ్ కొమరయ్య వీర్ల దుర్గాప్రసాద్ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆటో ను డీ కొట్టిన బైక్..ఆటో డ్రైవర్ మృతి..



**వీణవంక, ఏప్రిల్ 21, (మన వార్త విలేకరి) :** వీణవంక మండలంలోని ఐలాబాద్-చల్లూరు గ్రామాల మధ్య సోమవారం ఆటో ను బైక్ ఢీకొట్టిన సంఘటనలో ఆటో డ్రైవర్ కర్నాల నాగరాజు (46) అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కట్టా రాంపూర్ కు చెందిన కర్నా ల నాగరాజు వీణవంక నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న ఏపీ 15 టీసీ 5802 నెంబర్ గల ఆటోను వీణవంక వంక వైపు వస్తున్న ఏపీ 29 బిఎల్ 0382 నంబర్ గల బైక్ ను నడుపుతున్న మర్రి రమేష్ అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి ఆటోను డీ కొట్టగ ఆటో డ్రైవర్ కర్ణాల నాగరాజు అక్కడికక్కడే మృతచెందగా, బైక్ నడిపిన వ్యక్తి తో వెనుక కూర్చొన్న మర్రి మల్లేష్ లకు తీవ్రగాయాలయ్యాయి. మృతుని భార్య దేవలక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

# నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత..



**జమ్మికుంట, ఏప్రిల్ 21( మన వార్త ప్రతినిధి):** అక్రమంగా ఇసుక తరలించడానికి సిద్ధంగా ఉన్న నాలుగు ఇసుక ట్రాక్టర్ల ను పట్టుకున్నట్లు తహసిల్దార్ రమేష్ తెలిపారు. తహసిల్దార్ సిబ్బందితో కలిసి మండల పరిది విలాసాగర్ గ్రామం లోని మానేరు వాగు వద్దకు తహసిల్దార్ సిబ్బందితో కలిసి సోమవారం సందర్శించారు. మానేరు లో ఐదు ట్రాక్టర్లు ఇసుక లోడు చేస్తున్నాయని అందులో నాలుగు ట్రాక్టర్లకు అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలించడానికి సిద్ధంగా వున్నాయని వాటిని అదుపులోకి తీసుకున్నట్లు చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. తహసిల్దార్ రమేష్ తోపాటు ఆర్ ఐ సత్యనారాయణ వున్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**-జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేందర్....**

**వెంకటాపురం ఏప్రిల్ 21 మనవార్త**

వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం గ్రామంలో కొంత కాలంగా అనరోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్న బంద రాము కు ఆర్థికంగా సహాయం చేయాలని విషయం తెలుసుకొన్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉప అధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయం కింద కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్, కొక్కురి రాజు,మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సొలం సతీష్, బంద రాములు, పొనగంటి కృష్ణారావు,కుంట రఘుబాబు,పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు, గుండారపు కృష్ణ, మంచర్ల సాంబం,కుంట సందీప్, కుంట సంపత్,ఎక్కిపోయిన సాయికిరణ్,దర్రాజు కృష్ణమూర్తి, మంచర్ల రమేష్., బట్ట పురుషోత్తం,బట్ట చిరంజీవి,మాసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొని అభినందించారు.

## విద్యాకోచింగ్ఇన్స్టిట్యూట్ :విజయం సంధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం



**కల్వకుర్తి. ఏప్రిల్ 21. మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి విజయోత్సవ వేడుకశివకుమార్ డైరెక్టర్ గా గత రెండు సంవత్సరాలుగా విద్యా కోచింగ్ సెంటర్ ను జేబీఎన్ ప్లేస్కూల్లోనిర్వహిస్తున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థిని,విద్యార్థులు వివిధ నవోదయ,సైనిక్,గురుకుల పాఠశాలల్లో ప్రవేశం పొందినందుకు గాను జేబీఎస్ ప్లే స్కూల్ కరెస్పాండెంట్ పాలెపు. కొండల్ మరియు డైరెక్టర్ శివకుమార్ విజయం సంధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా, కల్వకుర్తి సీఐ నాగార్జున, కల్వకుర్తి ఎస్సైమాధవ రెడ్డి. కల్వకుర్తి పట్టణ నాయకులు సంజీవ్ యాదవ్, గోరెటి శ్రీనివాసులు. శ్రీకాంత్ రెడ్డి మరియు రాజేందర్. ఎస్ జి టి యు జిల్లా జనరల్ సెక్రటరీ గౌరవ అతిధులుగా విచ్చేసి విద్యార్థులనుఅభినందించి,సమ్మర్ క్యాంపు-2025 కరపత్రాలను ఆవిష్కరణ చేశారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించండి ఎస్సై ప్రేమానందం




**గంభీరావుపేట ఏప్రిల్ 21 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలో, సోమవారం రోజు ఎస్సై ప్రేమానందం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు, ఎస్సై మాట్లాడుతూ, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, వాహనాలు నడిపే వ్యక్తి అన్ని పత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఏ సమస్య అయినా నేరుగా వచ్చి సంప్రదించాలని, కోరారు.

# భూ భారతి చట్టం సదస్సులలో పాల్గొన్న ఎమ్మెల్యే



**జహీరాబాద్, ఏప్రిల్ 21 (మన వార్తా):** జహీరాబాద్ పురపాలక సంఘం పరిది పస్తాపూర్ ఎస్వీ కన్వెన్షన్ హాల్ లో జరిగిన భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులలో ఎమ్మెల్యే మాణిక్ రావు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కార మార్గాలు సులభం గా ఉండేలా అధికారాలు చర్యలు చేపట్టాలని అన్నారు. భూ భారతి చట్టంపై అధికారులు రైతులకు పరిపూర్ణమైన అవగాహన కల్పించి, భూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో కలిసి భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి వారినీ దర్శించుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 21 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సోమవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ కుమార్తె, తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తో కలిసి భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి వారినీ దర్శించుకునారు. ముందుగా ఆలయం వేద పండితులు మరియు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి నీ దర్శించుకున్న వారు ఆలయం లో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసారు. దర్శనం అనంతరం శ్రీ లక్ష్మి తాయారమ్మ వారి ఆలయంలో వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే లు చంద్రవంతి, హరిప్రియ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు , ఉద్యమకారులు, జాగృతి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం...



**ఇల్లంతకుంట ఏప్రిల్ 21 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన రాగుల సంతోష్ అనే వెల్డింగ్ కార్మికుడు బావుపేట వెల్డింగ్ షాప్ లో పనిచేస్తుండగా విధివక్రించి గ్యాస్ సిలిండర్ పేలడంతో ఒళ్లంతా ఒకపక్క కాలిపోయి గాయాలు కాగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న సంతోష్ కు సోమవారం రోజున ఇల్లంతకుంట వెల్డింగ్ వాయుపుత్ర అసోసియేషన్ తరపున వైద్య ఖర్చుల నిమిత్తం 10,000వేల రూపాయలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు మాట్లాడుతూ రాగుల సంతోష్ రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కాబట్టి సంతోష్ ను ఇంకా ఎవరైనా పెద్ద మనసుతో ముందుకు వచ్చి అతని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిప్పారపు సురేష్ కుమార్,ఉపాధ్యక్షులు కోటపల్లి యాదగిరి,ప్రధాన కార్యదర్శి నాగరాజు,క్యాషియర్ గోగి ప్రసాద్,గౌరవ అధ్యక్షులు మామిడి తిరుపతి,సంఘ సభ్యులు తిప్పారపు సంతోష్ కుమార్,మామిడి హరీష్,మామిడి నరేష్,లంకోజు చంద్రం,దాసరి రాజు,ధమ్మని చంద్రం,కోడి ముంజ తిరుపతి,గోకుల కొండ మహేందర్,శ్రీధర్,మామిడి నరేష్ పాల్గొనడం జరిగింది.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కి పదవి విరమణ తప్పదు




**చిన్న శంకరంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్)ఏప్రిల్ 21**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు పదవి విరమణ తప్పవని, ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద గౌడ్ అన్నారు చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్లో జరిగిన చిన్న శంకరంపేట మండలం మడూర్ ప్రధానోపాధ్యాయులు గోపాల్ పదవి విరమణ కార్య క్రమానికి ఆయన హాజరయ్యారు, మండల కేంద్రంలోనీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు, వివిధ సంఘాల ఉపాధ్యాయులు పదవీ విరమణ పొందిన గోపాల్ దంపతులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు, స్థానికతహసిల్దార్ మన్నన్, ఎంపీడీవో దామోదర్, లు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు, పదవి విరమణ తప్పవని, అన్ని ఉద్యోగాల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని వారన్నారు, ఎంతటి గొప్ప వ్యక్తి అయినా ఒక ఉపాధ్యాయుని కింద విద్యను అభ్యసించిన వ్యక్తి ఉంటారని ఉపాధ్యాయుడు లేకపోతే ఎవరు కూడా ఉన్నత స్థాయిలో ఉండలేరని వారు తెలిపారు, ఉపాధ్యాయుడు కొవ్వొత్తిలా కరిగిపోతూ ఇతరులకు వెలుగునిస్తున్నటువంటి మహా గొప్ప వ్యక్తి అని వారు కొనియాడారు,ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పదవి విరమణ సమయాన్ని మూడు సంవత్సరాలు పొడిగించడం జరిగిందని , ఎంఈఓ లు బుచ్చియా నాయక్, యాదగిరి, ప్రతాప్ రెడ్డి, పుష్ప వేణి, ఎస్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శివప్రసాద్, ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య, టిపిటీఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు సంగయ్య, ఎస్ టి యు మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ.

# మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత..




**హుజూరాబాద్, ఏప్రిల్ 21( మన వార్త ప్రతినిధి):** హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన కుత్తాడి జీవన్, కొలుగూరి కుమార్లు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రముఖ సామాజికవేత్త, జెన్ప్యాక్ట్ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ వారి కుటుంబాలకు బియ్యం తన టీమ్ ద్వారా సోమవారం అందజేశారు. మృతుల కుటుంబాల ఇంటికి వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి,సానుభూతి తెలిపి బియ్యం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జీవన్ ఫ్యామిలీకి, కుమార్ కుటుంబానికి తక్షణ సాయం కింద బియ్యం అందజేయాలని సబ్బని వెంకట్ ఆదేశాల మేరకు తాము వారి ఇంటికెళ్లి బియ్యం మృతుల కుటుంబ సభ్యులకు ఇచ్చినట్టు సబ్బని వెంకట్ టీం సభ్యులు వెల్లడించారు.